# లయ తప్పిన గుండెకు స్పందన

## సంకల్ప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల ఘనత





అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ వేణుగోపాల్ నడికుడి తెలిపారు.

శామ్, నవంబర్18(కెరటం ప్రతినిధి)

కంటికి కనిపించే దేవుళ్లు వైద్యులని అనుకున్నట్టే వైద్యుల పనితీరుతో దాదాపు మృత్యువు అంచుల్లోకి వెళ్లిన వారికి సైతం తమ అపారమైన అనుభవంతో ప్రాణదానం చేస్తున్నారు. అరుదైన వైద్యం అందించి రోగి ప్రాణం కాపాడి అరుదైన ఘనతను సాధిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం పాల్వంచకు చెందిన 90ఏండ్ల వృద్ధునికి దాదాపు కార్డియాక్ అరెస్ట్ కావడంతో గుండె లయకొట్టుకోవడం మందగించింది. ఈ పరిస్థితుల్లో వృద్ధుని కుటుంబసభ్యులు సకాలంలో స్పందించి హాస్పిటల్‌కు తీసుకురావడంతో సీపీఆర్ టెక్నిక్‌తో ఆగిపోతున్న గుండెకు స్పందన కలిగించారు. కొత్తగూడెంలోని సంకల్ప హాస్పిటల్ వైద్యులు సాధించిన ఈఘనతకు నగరంలో పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ఇందుకు సంబంధించిన



### 90ఏండ్ల వృద్ధునికి ప్రాణదానం

- కార్డియాక్ అరెస్ట్ అయిన పేషెంట్‌కు పునర్జన్మ
- సి.పి.ఆర్ టెక్నిక్‌తో గుండెకు స్పందన కలిగించిన సంకల్ప వైద్యులు
- అప్పటికే దీర్ఘకాలపు వ్యాధులతో బాధపడుతున్న వృద్ధుడు
- తిరిగి చిరునవ్వుతో డిశ్చార్జ్ చేసిన ఆస్పత్రి వైద్యులు

పాల్వంచకు చెందిన 90 సంవత్సరాల వృద్ధుడు మూర్చవ్యాధితో, స్పృహ కోల్పోయి సంకల్ప హాస్పిటల్‌లో చేరాడు. పేషంట్ బీపీ, డయాబెటీస్, ఫీట్స్, హార్ట్ ప్రాబ్లెమ్ వంటి దీర్ఘకాలం వ్యాధులతో బాధపడుతున్నాడు. హాస్పిటల్‌లో చేరిన తరువాత పేషంట్‌కి కార్డియాక్ అరెస్ట్‌లో గుండె లయప్పింది. సగటు ఆరోగ్యవంతునికి ఉండాల్సిన హార్ట్‌బీట్‌లేకుండా పోవడంతో సీ పి.ఆర్ టెక్నిక్‌తో ఒక పది నిమిషాల పాటు కష్టపడి ఎమర్జెన్సీ మందులు వాడడంతో పేషంట్ గుండె మళ్ళీ కొట్టుకోవడం, ఎమర్జెన్సీలో పేషంట్‌నీ వెంటిలేటర్ పైన పెట్టడం జరిగిందని సంకల్ప హాస్పిటల్ ఎండీ డా.వేణుగోపాల్ నడికుడి మీడియాకు తెలిపారు. గుండెకు స్పందన తెప్పించిన తదుపరి రెండు రోజులు పూర్తిగా వెంటిలేటర్ పైన పెట్టి, నెమ్మదిగా సపోర్ట్ సిస్టమ్స్‌నీ తగ్గిస్తూ, టి-పిఐఈసీఈ పైన సపోర్ట్ కంటిన్యూ చేసి వెంటిలేటర్ నుండి బయటకు తీస్కొని రావడం జరిగిందన్నారు. తద్వారా పేషంట్‌కి ఫిజియోథెరపి, బ్రీతింగ్ ఎక్సర్సైజ్, ఫుట్ ఎక్సర్సైజ్‌తో మంచి రికవరీ అవ్వడం, తరువాత పేషెంట్ స్వయంగా నడుస్తున్నారు. తనే స్వయంగా భోజనం తినడం జరిగిందన్నారు. "స్టేబుల్ కండీషన్" లో పేషంట్‌ని డిశ్చార్జ్ చేసామన్నారు. ఇదంతా ఒక టీమ్ ఎఫర్ట్‌గా సంకల్ప హాస్పిటల్ వైద్య బృందానికి యాజమాన్యం అందరికీ కృత్ఙతలు తెలిపింది. కొత్తగూడెం సంకల్ప మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ క్రిటికల్ కేర్ అండ్ పెయిన్ ఫిజిషియన్, ప్రముఖ



### సమిష్టి కృషితో ప్రాణాలు రక్షించగలిగాం..

అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న 90ఏండ్ల వృద్ధుడిని తిరిగి ఆనందంగా ఇంటికి పంపడం చాలా సంతోషంగా ఉంది. ఇది సంకల్ప ఆస్పత్రి వైద్యులందరి సమిష్టి కృషితో సాధ్యమైంది. అత్యాధునిక వైద్యపరికరాలను ఉపయోగించి... దాదాపు గుండె పనిచేయకుండా పోయిన పరిస్థితి నుంచి తిరిగి నడిచి వెళ్లేలా ట్రీట్‌మెంట్ అందించగలిగాం. ఇలాంటి ఎన్నో అరుదైన కేసులు మా ఆస్పత్రిలో నిర్వహిస్తూ ఉంటాం. కానీ ఈ పేషంట్‌ను ఆనందంగా పంపడం మాత్రం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.

**- డాక్టర్ వేణుగోపాల్ నడికుడి**

**సంకల్ప మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్,**
**ప్రముఖ క్రిటికల్ కేర్ అండ్ పెయిన్ ఫిజిషియన్,**
**ప్రముఖ అనస్థీషియాలజిస్ట్**